వాహనానికి పూజ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి

వాహనానికి పూజ చేస్తున్న జాదవ్ అనిల్

నేరడిగొండ, అక్టోబర్ 24 : బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ నేరగొండలోని తన నివాసంలో వాహనాలకు కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. అదేవిధంగా మండలంలోని తమ స్వగ్రామంలో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రోత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి జగదాంబా సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఆర్థిక సాయం

బోథ్, అక్టోబర్ 24 : ఆదిలాబాద్‌లోని కేఆర్‌కే కాలనీకి చెందిన సరా రవికి ఆరుగురు పిల్లలు ఉన్నారు. రవి భార్య మూడు రోజుల నుంచి కనిపించకపోవడంతో రవి తన ఆరుగురు పిల్లలతో భార్యను వెతుకుతున్నాడు. ఇదే క్రమంలో జాతీయ రహదారిపై రవి రెండో కొడుకు రోడ్డు దాటుతుండగా కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోథ్ దవాఖానకు తరలించారు. రవి పేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు డబ్బులు లేని పరిస్థితి తెలుసుకున్న చైతన్య యూత్ సభ్యులు అంత్యక్రియలకు రూ.5 వేలు అందించారు. వారికి ఆదిలాబాద్ వరకు వాహనం ఏర్పాటు చేసి మానవత్వం చాటారు. కార్యక్రమంలో సభ్యులు శ్రీకాంత్, కట్టురి ప్రవీన్, లాడి భూషణ్, మాసం అనిల్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

నేరడిగొండ, అక్టోబర్ 24 : కారు ఢీ కొని బాలుడు మృతి చెందిన ఘటన నేరడిగొండలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ కేఆర్‌కే కాలనీకి చెందిన నాగబోతుల సతి తన పిల్లలను వెంట పెట్టుకొని నేరడిగొండకు భిక్షాటన కోసం వచ్చింది. భిక్షాటన చేయడానికి భిక్షాటన రమేశ్(10)తో కలిసి రోడ్డు దాటే క్రమంలో ఆదిలాబాద్ వైపు నుంచి వస్తున్న కారు వేగంగా ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.

ఆధ్యాత్మికతతోనే మానవునికి ప్రశాంతత

శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

ఇచ్చోడ, అక్టోబర్ 24 : ఆధ్యాత్మికతతోనే మానవునికి ప్రశాంతత లభిస్తుందని శ్రీశ్రీ నారాయణ మహారాజ్ అన్నారు. మంగళవారం సనాతన ధర్మసేన సమితి స్థాపన కార్యక్రమంలో భాగంగా నారాయణ మహారాజ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విఠలేశ్వరాలయం నుంచి 3 వేల మంది భక్తులచే భవ్య దివ్య శోభాయాత్ర నిర్వహించారు. రెండున్నర గంటలపాటు ఇచ్చోడ నుంచి మాదాపూర్‌లో గల రామాలయం వరకు శోభాయాత్ర సాగింది. మొదటగా పలువురు మహనీయులు అన్నాబావు సాఠే, కుమ్రం భీం, డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం, ఛత్రపతి, శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం సనాతన ధర్మసేన సమితి స్థాపన ప్రాముఖ్యం గురించి, ఇప్పటి వరకు కొన్ని సంవత్సరాలుగా నిర్వహించిన భక్తి కార్యక్రమాల గురించి, నారాయణ మహారాజ్ వివరించారు. కార్యక్రమంలో సిరికొండ, ఇచ్చోడ మండలాల భక్తులు పాల్గొన్నారు.

జగదాంబాదేవీ ఆలయంలో పూజలు

నేరడిగొండ, అక్టోబర్ 24: రాజరా గ్రామంలోని జగదాంబా దేవీ సేవాలాల్ ఆలయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ ప్రత్యేక పూజలు చేశారు. విజయ దశమి పురస్కరించుకొని మంగళవారం అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనూషబాయ్ జాదవ్, మాజీ సర్పంచ్ సవాయిరం, నేరడిగొండ వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు రాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యం

- ఇంటింటి ప్రచారంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు

ఇచ్చోడ : సిరికొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇచ్చోడ, అక్టోబర్ 24 : సీఎం కేసీఆర్‌తోనే రైతు రాజ్యం సాధ్యమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని సిరిచెల్మ గ్రామంలో బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గెలుపు కోసం మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ముండే పాండురంగ్, ఎంపీటీసీ గాడ్గె సుభాష్, మాజీ చైర్మన్ వై రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నార్వాడే రమేశ్, షాబీర్, సిరిచెల్మ సర్పంచ్ కనమయ్య, ఉపసర్పంచ్ అజీమ్, శిరీష్ రెడ్డి, గంగాధర్, సుభాష్ పాటిల్, గిత్తే నందకిశోర్, నరాల శ్రీనివాస్, దయాకర్ రెడ్డి, తులసీరాం, మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్, కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కే మహమూద్, శ్రీకాంత్ రెడ్డి, ఫరీద్, గణేశ్, కరీం, అల్తాఫ్ పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండలో సర్పంచ్ నర్మదాపెంటన్న బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ గెలుపు కోసం ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ మ్యానిఫెస్టో, సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్వీన్ లతీఫ్, ఉప సర్పంచ్ చందు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఎక్బాల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బోథ్, అక్టోబర్ 24 : మండలంలోని పట్నాపూర్, నక్కలవాడ, లక్ష్మీపూర్, రేండ్లపల్లి గ్రామాల్లో ఎంపీపీ తుల శ్రీనివాస్ నాయకత్వంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారాన్ని హోరెత్తించారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి సాధించాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ పంద్రం సుగుణ శంకర్, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, అల్లకొండ ప్రశాంత్, రాజేశ్వర్, మహిపాల్, జుగాది, విజయ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ : సిరిచెల్మలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం కేసీఆర్‌కే సాధ్యం

బోథ్, అక్టోబర్ 24: అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం కేసీఆర్‌కే సాధ్యమని జడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గడపకు గడపకు బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందన్నారు. సబ్బండ వర్గాలకు కొండంత అండా కలిగించేలా మ్యానిఫెస్టో ఉందని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రుక్మాణ్‌సింగ్, ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్, గ్రంథాలయ డైరెక్టర్ రమణగౌడ్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు బుచ్చన్న, ఎస్వీ రమణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రఫీ, రవీందర్ యాదవ్, సత్యనారాయణ, నాయకులు దేవీదాస్, రఫీ, ప్రవీణ్, గంగాధర్ పాల్గొన్నారు.



భీంపూర్: గుడిబిలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు

కారు గుర్తుకు ఓటేయాలి

భీంపూర్, అక్టోబర్ 24 : మండలంలోని గుబిడి, కొజ్జన్‌గూడ, టేకిడిరాంపూర్‌లో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, వైస్ఎంపీపీ గడ్డం లస్మన్న, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, సర్పంచ్‌లు ఎల్పుల ప్రతాప్‌యాదవ్, మడావి లింబాజీ , బాదర్, సువర్ణ , రైతు బంధు సమితి మండల కన్వీనర్ అనిల్, ఉపసర్పంచ్ ఆకం శ్రీనివాస్‌యాదవ్, నాయకులు షేక్ అప్రోజ్, తూడి హన్మాండ్లు, నరేందర్‌యాదవ్, విఠల్, గడ్డం రవీందర్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి ,ఎం.కల్చాప్‌యాదవ్, ముకుంద సంతోష్ , సంజీవ్‌రెడ్డి, మహేదర్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మాట్లాడుతున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్: మాట్లాడుతున్న జడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి

ఘనంగా ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవం

ఇచ్చోడ, అక్టోబర్ 24 : అశోక విజయ దశమి పురస్కరించుకొని మండల కేంద్రంలో ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవాన్ని జరుపుకున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పంచశీల వందన కార్యక్రమంతో నివాళులర్పించారు. అనంతరం తథాగత్ బుద్ధ విహార్ వద్ద పంచశీల ధమ్మ ధ్వజారోహణం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సోంకాంబ్లే కృష్ణకుమార్, సంఘం నాయకులు ధమ్మపాల్ గాయక్వాడ్, నగేశ్ సాల్వే, సంజీవ్ నర్వాడే, భీంరావ్ రావుట్, గంగాధర్, సంజీవ్ గోడగే పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అసోసియేషన్ సభ్యులు